తల వెంట్రుకలకు సవరాన్ని జోడించి, వెంట్రుకలను పొడిగించే స్త్రీని మరియు సవరం కొరకు అడిగే స్త్రీని, పచ్చబొట్లు వేసే స్త్రీని మరియు పహ్చబొట్టు వేయమని అడిగే స్త్రీని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) శపించారు.”

అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రదియల్లాహు అన్హుమా) ఇలా ఉల్లేఖించినారు: తల వెంట్రుకలకు సవరాన్ని జోడించి, వెంట్రుకలను పొడిగించే స్త్రీని మరియు సవరం కొరకు అడిగే
స్త్రీని, పచ్చబొట్లు వేసే స్త్రీని మరియు పహ్చబొట్టు వేయమని అడిగే స్త్రీని
ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) శపించారు.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) నాలుగు వర్గాల ప్రజలను శపించారు, బహిష్కరించారు మరియు అల్లాహ్ కారుణ్యము నుండి వారిని దూరం చేసినారు: ఒకటి: తన తల వెంట్రుకలకు లేదా వేరే స్త్రీల తల వెంట్రుకలకు సవరాన్ని జోడించే స్త్రీని రెండు: తన జుత్తుకు సవరాన్ని జోడించమని వేరే స్త్రీని కోరే స్త్రీ. మూడు: పచ్చబొట్టు పొడిచే స్త్రీ; ఆమె ముఖము, చేయి లేదా ఛాతీ వంటి శరీరంలోని ఒక భాగంలో, సౌందర్యం పొందడానికి చేసే ప్రక్రియలో భాగంగా, సూదిని గ్రుచ్చి, ఆ భాగాలు నీలి రంగులోనికో లేక ఆకుపచ్చ రంగులోనికో మారేటంత వరకు, సూదితో కాటుక పొడి (సుర్మా, కొహ్ల్) వంటి పచ్చబొట్టు పొడిచేందుకు ఉపయోగించే పదార్థాలను చొప్పిస్తుంది. అటువంటి స్త్రీ కూడా శపించబడింది. నాలుగు: తనకు పచ్చబొట్టు పొడవమని అడిగి పచ్చబొట్టు పొడిపించుకునే స్త్రీ. ఈ ఆచరణలు “కబాయిర్” ఆచరణలు (పాపములలో ఘోరమైన పాపములు) గా పరిగణించబడతాయి.

https://sunnah.global/hadeeth/te/show/58099